# పాత కక్షలతో ఆటో డ్రైవర్‌పై దాడి

**బాధితుడు కేకలు వేయడంతో**

**పరారైన దుండగులు**

ఆదిబట్ల, అక్టోబర్ 13 : పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని ఓ ఆటో డ్రైవర్‌పై మరో ఆటో డ్రైవర్ తన స్నేహితులతో కలిసి కత్తులతో దాడి చేసిన ఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డులో జరిగింది. ఆదిబట్ల సీఐ రఘువీర్‌రెడ్డి తెలిపిన వివరాలు.. యాదాద్రి జిల్లా సంస్థాన్‌నారాయణ పురం మండలం పొర్లగడ్డ తండా పంచాయతీ అనుబంధ తండా గర్కతండాకు చెందిన పాత్‌లోతు సీతారాం వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. తన భార్య పిల్లలతో కలిసి బీఎన్‌రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్నాడు. తన తమ్ముడు భాస్కర్‌కు పొర్లగడ్డతండా అనుబంధంగా ఉన్న ఆంబోతుతండాకు చెందిన ఆంబోతు సంగీతతో 6 నెలల క్రితం వివాహం జరిగింది. వీరిద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ విషయంలో సంగీత పెద్దమ్మ కొడుకు ఆంబోతు సాయి జోక్యం చేసుకున్నాడు. పరస్పరం ఇరువర్గాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. పలు విషయాల్లో భాస్కర్ తన మాట వినకపోవడానికి కారణం సీతారాం అని ఆయనపై కక్ష పెంచుకున్నాడు. ఎలాగైనా సీతారాంను హత్య చేయాలని పథకం పన్నాడు. శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో సాయి తన స్నేహితులతో కలిసి ఎల్‌బీ నగర్ అటోస్టాండ్‌లో ఉన్న సీతారాంను ఆదిబట్ల టీసీఎస్ వద్దకు వెళ్లాలి వస్తావా అని సాయికి తెలిసిన వ్యక్తితో ఆదిబట్ల ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వద్దకు రప్పించుకున్నాడు. అక్కడికి రాగానే సాయి తన స్నేహితులు మరో ముగ్గురితో కలిసి సీతారాంపై కత్తులతో దాడి చేయడంతో తల, చేతులు, మెడపై తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సీతారాం కేకలు వేయడంతో సాయి తన స్నేహితులతో కలిసి అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే గాయాల నుంచి తేరుకున్న సీతారాం తన తోటి ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేసి పరిస్థితి వివరించడంతో వెంటనే ఆయన పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న తోటి ఆటో డ్రైవర్, పోలీసులు సీతారాంను ఆస్పత్రికి తరలించారు. ఉదయం ఘటనా స్థలాన్ని డ్వాగ్‌స్కాడ్‌తో పరిశీలించారు. నిందితుడు సాయిని అరెస్ట్ చేశామన్నారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారని వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని తెలిపారు.

## చందాల పేరుతో పరిశ్రమ నిర్వాహకులకు బెదిరింపులు

**పలువురిపై కేసు నమోదు**

నందిగామ, అక్టోబర్ 13 : నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన కొందరు యువకులు చేగురు రోడ్డులోని ముస్కాన్ రోటో పార్క్ పరిశ్రమలోకి ప్రవేశించి నవరాత్రి ఉత్సవాలకు గతేడాది ఇచ్చిన చందాల కన్న ఎక్కువ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలోకి వెళ్లి సిబ్బందిని బూతులు తిడుతూ, రూ.30వేలు చందా ఇవ్వకోపోతే మీ అంతు చూస్తామని సిబ్బందిని బెదిరించారు. కొంత మంది పరిశ్రమలోనికి వెళ్లి ఫొటోలు, వీడియోలు తీస్తూ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేశారు. ఈ విషయమై పరిశ్రమ సూపర్‌వైజర్ పుల్లం రాజు నందిగామ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ పుటేజీ ఆధారంగా కాంగ్రెస్ నేత, నందిగామ పీఏసీఎస్ వైస్ చైర్మన్ జంగ రజినీకాంత్, నర్సప్పగూడకు చెందిన అరవింద్, అశోక్, లక్ష్మణ్, రమేశ్‌తో పాటు మరి కొంత మందిపై కేసు నమోదు చేసినట్లు నందిగామ పోలీసులు తెలిపారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ఆమనగల్లు, అక్టోబర్ 13 : సమస్యల పరిష్కారంలో అధికారులు పని చేయాలని ఎంపీపీ నేనావత్ అనిత తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే అధికారులు విభాగాల వారీగా ఎజెండా చదువుతూ సాధించిన ప్రగతి వివరాలను వెల్లడించారు. సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో ఫారుక్‌హుస్సేన్, తహసీల్దార్ లలిత, ఏవో అరుణ కుమారి, ప్రభుత్వ దవాఖాన మెడికల్ ఆఫీసర్ పరిక్షీత్, ఎంపీవో శ్రీలత, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, ఎంపీటీసీలు దోనాదుల కుమార్, నిట్ట మంగమ్మ, సరిత, ఏపీఎం వెంకట్‌రెడ్డి, ఏఈలు, అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అనిత

## 16న ఉచిత కంటి వైద్య శిబిరం

కొడంగల్, అక్టోబరు 13 : స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ నెల 16న ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆఫ్తాల్మిక్ నిపుణులు, లయన్ హరినాథ్ నెహ్రూ తెలిపారు. కలెక్టర్, డీహెచ్‌ఎంహెచ్‌వో, జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, ఎనుగొండ కందూరు రాంరెడ్డి లయన్స్ కంటి ఆస్పత్రి వైద్య బృందం సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి సమస్యలు ఉన్న వారి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చికిత్స కోసం వచ్చే వారు తలస్నానం చేసి రావాలని, ఓటరు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డు జిరాక్స్‌తో రావాలని కోరారు.

## సమష్టిగా పని చేస్తేనే విజయం సాధిస్తాం

**మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బందెయ్య నియామకం**

కోట్‌పల్లి, అక్టోబర్ 13 : అందరం కలిసి పని చేస్తేనే ఎన్నికల్లో విజయాన్ని సాధిస్తామని కోట్‌పల్లి మండల నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ నక్కల బందెయ్య అన్నారు. గురువారం ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా కోట్‌పల్లి మండలంలోని ఆరు పంచాయతీలో పలువురు నాయకులతో తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్‌పల్లి మాజీ మత్స్యశాఖ మండల అధ్యక్షుడు నక్కల బందెయ్యను నూతన మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ బందెయ్య మాట్లాడుతూ... నాపై నమ్మకంతో పదవిని అప్పగించడం చాలా సంతోషంగా ఉందని, తాండూరు ఎమ్మెల్యే భారీ మెజార్టీతో గెలిచేలా కృషి చేస్తామని అన్నారు.

## బస్సు సర్వీసును ప్రారంభించాలి

మర్పల్లి, అక్టోబర్ 13 : హైదరాబాద్ డిపో నుంచి పంచలింగాల్ గ్రామానికి వచ్చే బస్సు నిలిపివేయడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వెంటనే బస్సును ప్రారంభించాలని గ్రామ సంఘం మహిళలు అన్నారు.. శుక్రవారం మండలంలోని పంచలింగాల్‌లో గ్రామ సంఘం సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ సంబంధిత అధికారులు స్పందించి పంచలింగాల్‌కు బస్సు సౌకర్యాన్ని కొనసాగించాలని కోరారు. ఈ విషయమై డిపో మేనేజర్‌ను కలిసి సమస్యలు తెలుపాలని గ్రామ సంఘం తీర్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు జగదాంబ, సక్కుబాయి, సీసీ శ్రీనివాస్, వీవోఏ సంగయ్య మహిళలు పాల్గొన్నారు..

### చెప్పుకోండి

1. 'పండేమాతరం' గేయం ఏ నవల నుంచి తీసుకున్నారు?
2. పేపర్ కరెన్సీని విడుదల చేసిన మొదటి దేశం ఏది?
3. ఛత్రపతి శివాజీ రైల్వే టెర్మినస్ ఏ నగరంలో ఉన్నది?

### విటర్ క్యాండ్

**పి. రమేశ్,** కాటారం.

### పెద్దమాట

**అందరూ** గొప్పగొప్ప సేవలు చేయలేరు. కానీ, చిన్నపాటి సేవ చేసినా గొప్పగా ఉండాలి.

• మదర్ థెరిస్సా

### పదప్పట్టి

**కింది** పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Heart

Ex : Art

### కథ

**ఒక దట్టమైన** అడవిలో ఓ గండుచీమ ఉండేది. ఒకరోజు దానికి నీటిపై ప్రయాణం చేయాలని ఆశ పుట్టింది. ఇంతలో పక్కనే ఉన్న చెట్టు నుంచి ఒక ఆకు రాలి కిందపడింది. దాంతో చీమ.. ''మిత్రమా! నాకు నీళ్లలో విహరించాలని ఉంది. నన్ను నీటిపై తీసుకెళ్తావా?'' అని అడిగింది. అందుకు ఆ ఆకు ''సరే!'' అన్నది. చీమను ఎక్కించుకుని.. నీటిపై ప్రయాణం చేయసాగింది ఆకు. అలా ప్రయాణిస్తున్న ఆ గండుచీమకు.. నీటిలోపల ఈత కొడుతున్న చేపపిల్ల కనిపించింది. అప్పుడు చీమ.. 'ఇలా ఆకుపై కూర్చొని ప్రయాణించడం ఏమంత బాగాలేదు. అలా చేపలా సొంతంగా ఈత కొట్టడంలోనే అసలైన ఆనందం ఉంది!' అనుకున్నది. వెంటనే చేపతో.. ''చేప మిత్రమా! నాకు నీలా నీటిలోపల మునకలు వేస్తూ తిరగాలని ఉంది. కొంచెం ఈత నేర్పించవా!?'' అని వేడుకుంది. చేప కూడా ''సరే!'' అంటూ, చీమకు ఈత ఎలా కొట్టాలో నేర్పించింది. దాంతో చీమ ఆనందంగా ఈత కొట్టసాగింది. నీటిపై ఈదుతూ.. గాలిలో ఎగురుతున్న పిచ్చుకను చూసింది చీమ. అంతే! ఎలాగైనా సరే తాను కూడా గాలిలో ప్రయాణించి తీరాలని నిర్ణయించుకుంది. పిచ్చుకను పిలిచి.. ''పిచ్చుక బావా! నన్ను గాలిలో తిప్పవా!?'' అని బతిమిలాడింది. పిచ్చుక కూడా కాదనలేక.. ''సరే!'' అంటూ, తన వీపుపై ఎక్కించుకుని గాలిలో తిప్పింది. అయితే, చీమకు మళ్లీ అత్యాశ కలిగింది. 'ఇలా పిచ్చుక వీపు మీద ప్రయాణించడం కన్నా.. నేనే స్వయంగా గాలిలో ఎగిరితే అద్భుతంగా ఉంటుంది కదా!' అనుకున్నది. ఆ ముచ్చటను పిచ్చుకతో చెప్పింది. ''నాకూ నీలా ఎగరాలని ఉంది. నీ ఈకలు ఇస్తే ఎగురుతాను!'' అన్నది. అందుకు పిచ్చుక.. ''అలా వీలుకాదు మిత్రమా! గాలిలో ఎగరాలంటే రెక్కలు ఉండాలి. అంతేకానీ, ఇలా ఈకలను కట్టుకొని ఎగరలేవు!'' అని చెప్పింది. అయినా చీమ వినిపించుకోలేదు. ''ఫరవాలేదు! నేను ఎగురుతాను. వాటిని నా ఒంటికి అంటించుకున్నాక.. నన్ను పైనుంచి పడిలేయి. అలాగే ఎగురుకుంటూ కిందికి వస్తాను!'' అంటూ మంకుపట్టు పట్టింది చీమ. చేసేది లేక ''సరే! నీ ఇష్టం!'' అంటూ పిచ్చుక తన రెండు ఈకలను చీమకు అంటించి.. గాల్లో వదిలేసింది. అంతే! చీమ గింగిరాలు కొడుతూ కిందపడింది. ఇంకేముంది... దట్టమైన ముండ్ల పొదలో ఇరుక్కోవడంతో బయటికి వచ్చే ప్రయత్నంలో కాళ్లు విరిగి, ఓ మూలన కూర్చుంది. అత్యాశ వల్లే తనకీ గతి పట్టిందని ఎంతో దుఃఖించింది.

**నీతి :** దురాశకు పోకుండా దొరికిన దానితో తృప్తిచెందడం మేలు!

• కయ్యూరు బాలసుబ్రమణ్యం

## అత్యాశ



### కనుక్కోండి

కింది బొమ్మ సరైన నీడను కనుక్కోండి.



### తేడాలు కనిపెట్టండి

ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 6 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.



పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.

మా చిరునామా: zindagi@ntnews.com

### చెప్పుకోండి

1. 'పండేమాతరం' గేయం ఏ నవల నుంచి తీసుకున్నారు?
2. పేపర్ కరెన్సీని విడుదల చేసిన మొదటి దేశం ఏది?
3. ఛత్రపతి శివాజీ రైల్వే టెర్మినస్ ఏ నగరంలో ఉన్నది?





### విటర్ క్యాండ్

**పి. రమేశ్,** కాటారం.



### పెద్దమాట

**అందరూ** గొప్పగొప్ప సేవలు చేయలేరు. కానీ, చిన్నపాటి సేవ చేసినా గొప్పగా ఉండాలి.

• మదర్ థెరిస్సా



### పదప్పట్టి

**కింది** పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Heart

Ex : Art



### కథ

**ఒక దట్టమైన** అడవిలో ఓ గండుచీమ ఉండేది. ఒకరోజు దానికి నీటిపై ప్రయాణం చేయాలని ఆశ పుట్టింది. ఇంతలో పక్కనే ఉన్న చెట్టు నుంచి ఒక ఆకు రాలి కిందపడింది. దాంతో చీమ.. ''మిత్రమా! నాకు నీళ్లలో విహరించాలని ఉంది. నన్ను నీటిపై తీసుకెళ్తావా?'' అని అడిగింది. అందుకు ఆ ఆకు ''సరే!'' అన్నది. చీమను ఎక్కించుకుని.. నీటిపై ప్రయాణం చేయసాగింది ఆకు. అలా ప్రయాణిస్తున్న ఆ గండుచీమకు.. నీటిలోపల ఈత కొడుతున్న చేపపిల్ల కనిపించింది. అప్పుడు చీమ.. 'ఇలా ఆకుపై కూర్చొని ప్రయాణించడం ఏమంత బాగాలేదు. అలా చేపలా సొంతంగా ఈత కొట్టడంలోనే అసలైన ఆనందం ఉంది!' అనుకున్నది. వెంటనే చేపతో.. ''చేప మిత్రమా! నాకు నీలా నీటిలోపల మునకలు వేస్తూ తిరగాలని ఉంది. కొంచెం ఈత నేర్పించవా!?'' అని వేడుకుంది. చేప కూడా ''సరే!'' అంటూ, చీమకు ఈత ఎలా కొట్టాలో నేర్పించింది. దాంతో చీమ ఆనందంగా ఈత కొట్టసాగింది. నీటిపై ఈదుతూ.. గాలిలో ఎగురుతున్న పిచ్చుకను చూసింది చీమ. అంతే! ఎలాగైనా సరే తాను కూడా గాలిలో ప్రయాణించి తీరాలని నిర్ణయించుకుంది. పిచ్చుకను పిలిచి.. ''పిచ్చుక బావా! నన్ను గాలిలో తిప్పవా!?'' అని బతిమిలాడింది. పిచ్చుక కూడా కాదనలేక.. ''సరే!'' అంటూ, తన వీపుపై ఎక్కించుకుని గాలిలో తిప్పింది. అయితే, చీమకు మళ్లీ అత్యాశ కలిగింది. 'ఇలా పిచ్చుక వీపు మీద ప్రయాణించడం కన్నా.. నేనే స్వయంగా గాలిలో ఎగిరితే అద్భుతంగా ఉంటుంది కదా!' అనుకున్నది. ఆ ముచ్చటను పిచ్చుకతో చెప్పింది. ''నాకూ నీలా ఎగరాలని ఉంది. నీ ఈకలు ఇస్తే ఎగురుతాను!'' అన్నది. అందుకు పిచ్చుక.. ''అలా వీలుకాదు మిత్రమా! గాలిలో ఎగరాలంటే రెక్కలు ఉండాలి. అంతేకానీ, ఇలా ఈకలను కట్టుకొని ఎగరలేవు!'' అని చెప్పింది. అయినా చీమ వినిపించుకోలేదు. ''ఫరవాలేదు! నేను ఎగురుతాను. వాటిని నా ఒంటికి అంటించుకున్నాక.. నన్ను పైనుంచి పడిలేయి. అలాగే ఎగురుకుంటూ కిందికి వస్తాను!'' అంటూ మంకుపట్టు పట్టింది చీమ. చేసేది లేక ''సరే! నీ ఇష్టం!'' అంటూ పిచ్చుక తన రెండు ఈకలను చీమకు అంటించి.. గాల్లో వదిలేసింది. అంతే! చీమ గింగిరాలు కొడుతూ కిందపడింది. ఇంకేముంది... దట్టమైన ముండ్ల పొదలో ఇరుక్కోవడంతో బయటికి వచ్చే ప్రయత్నంలో కాళ్లు విరిగి, ఓ మూలన కూర్చుంది. అత్యాశ వల్లే తనకీ గతి పట్టిందని ఎంతో దుఃఖించింది.

**నీతి :** దురాశకు పోకుండా దొరికిన దానితో తృప్తిచెందడం మేలు!

• కయ్యూరు బాలసుబ్రమణ్యం

## అత్యాశ



### కనుక్కోండి

కింది బొమ్మ సరైన నీడను కనుక్కోండి.



### తేడాలు కనిపెట్టండి

ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 6 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.



పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.

మా చిరునామా: zindagi@ntnews.com